# తెలంగాణకు హ్యాట్రిక్ సీఎం కేసీఆరే

### ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, అక్టోబర్ 26: తెలంగాణకు హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ బాధ్యతలు స్వీకరిస్తారని, ప్రతిపక్షాల కలలు కలలుగానే మిగులుతాయని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్‌లో ఆయన్ని కార్యకర్తలు కలిసిన సందర్భంగా మాట్లాడారు. ప్రతిపక్షాల ఆశలు గల్లంతవుతాయని, ప్రజలు ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ వైపే ఉన్నారన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు లక్ష ఓట్ల మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు మెజార్టీ అందించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తున్నారని, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆయన గెలుపునకు నాంది పలుకుతాయన్నారు. రైతులకు రైతుంబంధు అమలు చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదులు చేసి ఆపే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గజ్వేల్ అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. ప్రభుత్వ దవాఖానలు, రింగ్‌రోడ్డు, అద్భుతమైన



విజయ సంకేతం చూపుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు

మర్కెట్, రేడియల్ రోడ్లు, బటర్‌ఫ్లై లైట్లు, గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగుకాల్వల నిర్మాణాలు, కొత్త పంచాయతీ భవనాలు, కుల సంఘాల భవనాల నిర్మాణాలు కండ్ల ముందే కన్పిస్తున్నాయన్నారు. తొమ్మిదేండ్ల కాలంలో ఆడబిడ్డ పెండ్లికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించారన్నారు. 24గంటల ఉచిత కరెంట్, రైతులకు సాగు నీరిందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

## 'ఆర్‌అండ్‌ఆర్' కాలనీని అద్భుతంగా తీర్చిదిద్దుదాం



మంత్రి హరీశ్‌రావుతో పల్లెపహాడ్ గ్రామ నాయకులు

గజ్వేల్‌అర్బన్, అక్టోబర్ 26: ఆర్‌అండ్‌ఆర్ కాలనీని భవిష్యత్తులో మరింత అద్భుతంగా తీర్చిదిద్దుకుందామని ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గురువారం గజ్వేల్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని పల్లెపహాడ్ గ్రామ నాయకులు గూడూరి రాములు, కీసరి మల్లేశంగౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నవీన్‌కుమార్ ముదిరాజ్, నాగరాజు, నర్సింలులు మంత్రి హరీశ్‌రావును హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిశారు. గ్రామ సమస్యలను మంత్రి హరీశ్‌రావుకు వివరించారు. సమస్యల పరిష్కారానికి కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు ఆదేశాలిస్తామని పల్లెపహాడ్ నాయకులకు మంత్రి హామీ ఇచ్చారు. నాయకులంతా కలిసికట్టుగా పని చేసి సీఎం కేసీఆర్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.

## కాంగ్రెస్‌ది రైతుబంధును ఆపే కుట్ర

### బెజ్జంకిలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం



బెజ్జంకిలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

బెజ్జంకి, అక్టోబర్ 26: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు రైతు బంధు, దళిత బంధు ఆపాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం హేయమైన చర్య అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రైతు బంధు ఆపాలని కాంగ్రెస్ ఫిర్యాదుపై నిరసన వ్యక్తం చేస్తూ గురువారం కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రైతులు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నదన్నారు. ఎన్నికల సమయంలో పాత పథకాలు కొనసాగుతాయని, ప్రజలు గుర్తించి కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, తిరుపతి, శ్రీనివాస్‌గుప్తా, రాజయ్య, నరేశ్, మల్లేశం, రాజిరెడ్డి, శేఖర్‌బాబు, మోహన్, శ్రీనివాస్, తిరుపతి, బాలనర్సు తదితరులు పాల్గొన్నారు.

## 'కాంగ్రెస్‌కు రైతుల ఉసురు తగులుతది'

గజ్వేల్, అక్టోబర్ 26: తెలంగాణలో రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ నాయకులు చేసిన ఫిర్యాదుతో రైతులకు నష్టం వాటిల్లుతుందని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి అన్నారు. గజ్వేల్‌లో గురువారం విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి అనేక పథకాలు తీసుకువచ్చారన్నారు. గత ప్రభుత్వాల హయాంలో రైతులకు తీరని అన్యాయం జరిగిందని, విత్తనాలు, ఎరువులు దొరక్క చెప్పులు లైన్ల పెట్టి ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఉండేవన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక రైతుల కష్టాలు తీర్చాడన్నారు. మూడోసారి బీఆర్‌ఎస్ అధికారం చేపడుతుందనే అక్కసుతో కాంగ్రెస్ నాయకులు పిచ్చిగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. గజ్వేల్ నుంచి కేసీఆర్ మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల దేవేందర్, నర్సింగరావు, భూపాల్‌రెడ్డి, ఆర్‌కే శ్రీనివాస్, కొట్టల శ్రీనివాస్, చింత శ్రీను పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడేం కృష్ణారెడ్డి

## దుబ్బాకలో గులాబీదే విజయం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

రాయపోల్, అక్టోబర్ 26: పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించి గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయని, దుబ్బాకలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామాల రూపురేఖలు మారిపోతాయని నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌నర్సింహారెడ్డి, జడ్పీటీసీ యాదగిరి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, రైతు బంధు మండల అధ్యక్షుడు రేకుల నర్సింహారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మర్ పడకంటి శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ పెద్దల చుట్టూ తిరడగం కుర్చీల కోసం పాకులాడడం తప్ప పేదలకు ఒరగబెట్టేదేమి లేదని విమర్శించారు. బీఆర్‌ఎస్‌కు ప్రజలే అధిష్టానమన్నారు. దుబ్బాకలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి వైపే ప్రజలు ఉన్నారన్నారు. బీజేపీ మోసపురిత హామీలను ప్రజలే నమ్మేస్థితిలో లేరాని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలకు దేశ వ్యాప్తంగా గురింపు లభించిందన్నారు. పేదల సంక్షేమానికి పాటు పడుతున్న ప్రభాకర్‌రెడ్డికి భారీ మెజార్టీ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి బీఆర్‌ఎస్ అధ్యక్షుడు చింత కింది మంజుర్, నాయకులు తుప్పతి ప్రవీణ్, ఇప్ప ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకుడు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 26: నిరంతరం ప్రజాసేవకు పాటుపడుతున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌ను మరోసారి గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. పట్టణంలోని 14వ వార్డులో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత హుస్నాబాద్ పట్టణానికి కోట్లాది రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు దక్కుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు బండి పుష్ప, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు మేకల వికాస్ యాదవ్, శ్రీరేణుక ఎల్లమ్మదేవస్థానం మాజీ చైర్మన్ పూదరి రవీందర్‌గౌడ్, కౌన్సిలర్లు బొజ్జ హరీశ్, వాల సుప్రజ, కోఅప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, బీఆర్‌ఎస్ నాయకులు ముప్పిడి రాజిరెడ్డి, కూతాటి విజయ భాస్కర్, భాషవేణి రాజయ్య, బొల్లి శ్రీనివాస్, బోజు రవీందర్, గోనేల మధుకర్, గడ్డం సదానందం, దొంతరబోయిన శ్రీనివాస్ ఉన్నారు.

## జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం

రాయపోల్, అక్టోబర్ 25: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రచార రథాలు గ్రామల్లో సందడి చేస్తున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించేందుకు మూడు రోజులుగా గ్రామాల్లో తిరుగుతున్నాయి. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ప్రజలు గుమికూడిన చోట ప్రచార రథాలను నిలిపి పాటల ద్వారా తెలంగాణ పథకాల గురించి వివరిస్తున్నారు.



రాయపోల్‌లో ఎన్నికల ప్రచార రథం

## సీఎం కేసీఆర్‌కు లక్ష మెజార్టీ పక్కా



మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి

ములుగు, అక్టోబర్ 26: గజ్వేల్‌లో లక్ష ఓట్ల మెజార్టీతో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి అన్నారు. మండల కేంద్రం ములుగులో గురువారం విలేకరులతో మాట్లాడారు. గజ్వేల్ గడ్డా బీఆర్‌ఎస్‌కు కంచుకోటలాంటిదని, కేసీఆర్‌కు ఈటల రాజేందర్ పోటీయే కాదన్నారు. అభివృద్ధిలో గజ్వేల్‌ను దేశానికే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దిన కేసీఆర్‌పై ఈటల పోటీచేసి గెలుస్తానని వాఖ్యానించడం హాస్యాస్పదమన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పెద్దబాల్ అంజన్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేశ్‌గౌడ్, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి, ఎంపీటీసీ లింగ హరిబాబు, నాయకులు రాజేందర్‌రెడ్డి, అనిల్ మొగిలి, చంద్రశేకర్, వెంకట్ ఉన్నారు.

## ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌దే మళ్లీ విజయం



సమావేశంలో మాట్లాడుతున్న ఇంద్రనీల్

కోహెడ, అక్టోబర్ 26: ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచేది వొడితెల సతీశ్‌కుమారే అని ఆయన కుమారుడు వొడితెల ఇంద్రనీల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో యువత, సోషల్ మీడియా కార్యకర్తలతో మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గం అంటేనే బీఆర్‌ఎస్‌కు అడ్డా అని పేర్కొన్నారు. హుస్నాబాద్ నుంచి రెండుసార్లు గెలుపొంది ప్రజల సమస్యలు తీర్చిన ఘనత ఒడితెల సతీశ్‌కుమార్‌దేనన్నారు. తెలంగాణ ఉద్యమంలో సతీశ్‌కుమార్ కుటుంబం పోరాడిందని చెప్పారు. హుస్నాబాద్‌ను వందల కోట్లతో అభివృద్ధి చేశామని, ఓటు అడిగే హక్కు తమకే ఉందన్నారు. సోషల్ మీడియాను విస్తృతంగా వాడుకోవాలన్నారు. త్వరలో మార్నింగ్‌వాక్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, డాక్టర్ బి.ప్రణీత్‌రావు, పేర్యాల రాజేశ్వర్‌రావు, అబ్దుల్ రహీం, బత్తిని తిరుపతి, తిప్పారపు శ్రీకాంత్, గోపగోని సుభాష్, ఒజ్జపల్లి శ్రీనివాస్, మెతుకు లింగారెడ్డి, యాద అశోక్, చిన్న మహేందర్, తూమోజు జగదీశ్వరాచారి, జాలిగాం శంకర్, గోపగోని సుభాష్, శ్రీనివాస్‌రెడ్డి చుక్క శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.